మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
శనివారం , ఆగస్టు 29, 2026
తెలుగు డైలీ
ప్రజావాణి
ఎప్పటి వార్తలు
అప్పుడే...
5 PM
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

### ప్రోటోకాల్ ఉల్లంఘన.. అధికారులపై ఎమ్మెల్యే
## దానం నాగేందర్ సీరియస్



**హైదరాబాద్, ఆగస్టు 29:** ఖైరతాబాద్ డబుల్ బెడ్ రూంల లక్కీ డ్రాలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. ప్రోటోకాల్ పాటించకపోవడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వచ్చేలోపే గృహలక్ష్మి లక్కీ డ్రా ప్రారంభించడంపై మండిపడ్డారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా డ్రా ఎలా ప్రారంభిస్తారని అధికారులపై సీరియస్ అయ్యారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన దానం నాగేం దర్.. కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపో యారు. బంజారాహిల్స్ కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో ఖైరతాబాద్ గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికకు లక్కీ డ్రా సందర్భంగా ఈ ఘటన జరిగింది.కాగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఫ్లాట్ల లక్కీ డ్రా హైదరాబాద్ క్యూర్ పరిధిలో కొనసాగుతోంది. కోర్ అర్బన్ ప్రాంతంలోని తొలి విడతలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరగనుంది.


### ‘ఉగ్రవాద రహిత ప్రాంతం దిశగా
# భారత్ లక్ష్యం

- ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు నాలుగు రోజుల విదేశీ పర్యటన
- ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు
- బిష్కెక్‌లో 26వ ఎస్‌సీఓ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ



**న్యూఢిల్లీ :**ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారతదేశ దార్శనికతను ముందుకు తీసుకెళ్లే దిశగా తాను ఎదురు చూస్తున్నానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎస్‌-సీఓ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన శనివారం ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్ పర్యటనకు బయల్దేరారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో ఆయన పర్యటించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 29, 30 తేదీల్లో తాష్కెంట్‌లో మోదీ అధికారిక పర్యటన కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారాన్ని మరింత పెంచే అంశాలపై మిర్జియోయెవ్‌తో మోదీ చర్చలు జరపనున్నారు. ఈ మేరకు మోదీ ఓ ప్రకటనను విడుదల చేశారు.గాంధీ కేంద్రం, శాస్త్రి మెమోరియల్ సందర్శనభారత విస్తృత పొరుగు దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం, మధ్య ఆసియా ప్రాంతంలో సహకారాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల విదేశీ పర్యటనకు బయల్దేరారు. తొలుత ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్ పర్యటనలో భాగంగా ఆయన లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్‌ను సందర్శించనున్నారని తెలిపారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మాగాంధీ కేంద్రాన్ని కూడా సందర్శిస్తారని వెల్లడించా రు. భారత్– ఉజ్బెకిస్థాన్ మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు ఈ ప్రదేశాలు ప్రతీకలుగా నిలుస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. ‘వికసిత్ భారత్’, ‘యాంగీ ఉజ్బెకిస్థాన్’ లక్ష్యాలకు అనుగుణంగా ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని భారత్ భావిస్తోందని అన్నారు.ఎస్?సీఓ సదస్సుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తదితరులు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మోదీ ఇతర దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ముఖ్యంగా పుతిన్‌తో జరిగే భేటీపై ఆసక్తి నెలకొంది. మధ్య ఆసియా దేశాలతో భారత వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి సహకరించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశంగా ఉంది.

### కరీంనగర్‌లో భారీగా
## మత్తుపదార్థాలు స్వాధీనం
**పోలీసుల అదుపులో 9 మంది నిందితులు**



**కరీంనగర్ జిల్లా:**రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అధికారుల చేతికి చిక్కకుండా మత్తు పదార్థాలను అమ్ముతున్నారు. దీనికి అధికంగా యు వతనే బలవుతుండటం ఆందోళనకరం. పోలీసులు దీనిపై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విక్ర యదారులు కొత్త దారులు వెతుకుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో మత్తు పదార్థాలు అమ్ముతున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద స్థితిలో వ్యక్తులు : బొమ్మకల్‌లోని నేచర్ క్యూర్ హాస్పిటల్ సమీపంలో ఇది వెలుగులోకి వచ్చింది. అక్కడ 9 మంది వ్యక్తులు ఒకే దగ్గర గుమిగూడి వారి సంచుల్లోని వస్తువులను సరి చేసుకుంటూ ఏదో విషయమై చర్చిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయంగా తెలిసింది. వెంటనే కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ అనుమానంగా ఉన్న 9 మందిని అదుపులోకి తీసుకుని విచారించారు.వేరు వేరు జిల్లాలకు చెందిన వారిగా గుర్తింపు : వారంతా కరీంన కరీంనగర్ జిల్లా:రాష్ట్రవ్యాప్తంగా గంజాయి విక్రయాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అధికారుల చేతికి చిక్కకుండా మత్తు పదార్థాలను అమ్ముతున్నారు. దీనికి అధికంగా యు వతనే బలవుతుండటం ఆందోళనకరం. పోలీసులు దీనిపై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విక్రయదారులు కొత్త దారులు వెతుకుతున్నారు. తాజాగా కరీంనగర్ జిల్లాలో మత్తు పదార్థాలు అమ్ముతున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

### తెలంగాణ క్యాబినెట్‌ను
## పునర్వ్యవస్థీకరించాలి




**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడని అన్నారు. ముఖ్యమంత్రిని పని చేసుకోనివ్వాలని, ఆటంకాలు సృష్టించకూడదని చెప్పారు. కాంగ్రెస్ క్యాడర్‌లో అసంతృప్తి ఉందని.. కానీ, కాంగ్రెస్ పాలనపై సాధారణ ప్రజలు సంతృప్తికరంగానే ఉన్నారన్నారు. మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన కీలక విషయాలపై స్పందించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే సీఎం రేవంత్ రెడ్డి కొత్త వాటిని అమలు చేస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రివర్గంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని, క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేస్తే కొత్తదనం వస్తుందన్నారు. తెలంగా ణలో ఏ రాజకీయ పార్టీలోనూ క్రమ శిక్షణ లేదని, కాంగ్రెస్‌లో గ్రూపు తగాదాలు తగ్గించాలన్నారు. అదేవిధ ంగా పార్టీ లైన్ దాటిన వారిపై వేటు వేయక ోతే నష్టం జరుగుతుందన్నారు. పార్టీలో లీకేజీలను కంట్రోల్ చేయాలని, క్రమశిక్షణ ముఖ్యమని ఆయన చెప్పుకొచ్చారు.మరోవైపు, నాలుగు పంటలకూ రైతు భరోసా అందించాలని శాసన మండలి ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. రిజిస్ట్రేషన్ చట్టం–1908లోని సెక్షన్ 22–ాని రద్దు చేయాలని సూచించారు. ప్రజలకు ఉచిత పథకాలను తగ్గించాలని, నిజమైన లబ్ధిదారులకే వాటిని అందించాల న్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులను నిర్లక్ష్యం చేయొద్దని, వారికి న్యాయం చేయాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

### హైదరాబాద్ మెట్రోలో సాంకేతిక సమస్యపై
## ఎల్ అండ్ టీ అధికారుల వివరణ



**హైదరాబాద్:** హైదరాబాద్ మెట్రో రైలు ఆన్‌లైన్ టికెటింగ్ సేవల్లో శనివారం ఉదయం తీవ్ర సాంకేతిక సమస్య తలెత్తింది. మొబైల్ యాప్‌లు, ఆన్‌లైన్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు మెట్రో స్టేషన్లలో చేదు అనుభవం ఎదురైంది. స్టేషన్లలోని ఆటోమేటిక్ ప్రవేశ (×అ––+ఫ్వ), నిష్క్రమణ (ాబ్––+ఫ్వ) గేట్ల వద్ద ఉన్న క్యూఆర్ కోడ్ సెన్సార్లు ఆన్‌లైన్ టికెట్లను రీడ్ చేయకపోవడంతో వందల మంది ప్రయాణికులు గేట్ల వద్దే చిక్కుకుపోయారు. ఉదయం వేళ కార్యాలయాలు, విద్యాసంస్థలకు వెళ్లే రద్దీ సమయం కావడంతో ప్రధాన స్టేషన్లలో భారీ ఎత్తున క్యూ లైన్లు ఏర్పడి తీవ్ర గందరగోళం నెలకొంది ప్రయాణికుల ఇబ్బందులు -- తీవ్ర అసహనం..ఆన్‌లైన్‌లో క్యూఆర్ టికెట్లు కొనుగోలు చేసి గేట్ల వద్ద స్కాన్ చేసినప్పటికీ సెన్సార్లు స్పందించకపోవడంతో గేట్లు తెరుచుకోలేదు. దింతో అమీర్‌పేట్, మియాపూర్, ఎల్బీనగర్, రాయదుర్గం, పెద్ద సంఖ్యలో నిలిచిపోయారు. సాంకేతిక సమస్య తలెత్తిన వెంటనే మాన్యువల్ గేట్ల ద్వారా ప్రయాణికులను అనుమతించడం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో మెట్రో సిబ్బంది విఫలమయ్యారని, దీంతో సమస్య మరింత జటిలమైందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తెలంగాణ కోసం బలమైన
## వాదనలు వినిపించండి

- కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట మన అవసరాలు చెప్పండి
- ఉమ్మడి ఏపీకిచ్చిన 811 టీఎంసీలపైనే ప్రధాన దృష్టి



**హైదరాబాద్ :**కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట తెలంగాణ నీటి అవసరాలకు తగ్గట్లుగా బలమైన వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి న్యాయవాదులతో అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులపై ఎక్కువ దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని కరవు, ఫ్లోరైడ్, వెనకబడిన ప్రాంతాల్లో ప్రజల సాగు, తాగునీటి అవసరాలను ఆధారాలతో సహా చూపి గట్టి వాదనలు వినిపించాలని కోరారు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన 811 టీఎంసీలపైనే ఎక్కువగా దృష్టి పెట్టాలని ఆదేశించారు. తర్వాత కృష్ణా ట్రైబ్యునల్–2 కేటాయించిన నీటిపై కసరత్తు వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. కృష్ణా ట్రైబ్యునల్ ఎదుట వాదనలు, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలు, సుప్రీంకోర్టులో సాగునీటి ప్రాజెక్టులపై కేసులు తదితర అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం రివ్యూ చేశారు.మొదట ట్రైబ్యునల్ ఎదుట వాదనలు, ప్రస్తుత పరిస్థితి, సుప్రీంకోర్టులో కేసుల గురించి సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ సమీక్షలో వివరించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు, మొత్తం కేటాయింపుపై విచారణకు కేంద్రం జారీ చేసిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్), తక్కువ నీటి లభ్యత ఉన్నప్పుడు వినియోగం, ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసు, బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ 65 శాతం నీటి లభ్యత ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన నీటి కేటాయింపులు, దీనిపై సుప్రీంకోర్టులో కేసు కారణంగా తీర్పు ఇంకా నోటిఫై కాకపోవడం గురించి పూర్తి వివరాలు చెప్పారు.16 నుంచి 18 వరకు తెలంగాణ వాదనలు : 2023 అక్టోబరు 6న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన తదుపరి టీఓఆర్ ప్రకారం తుది వాదనలు కొనసాగుతున్నాయని, ఏపీ రాష్ట్ర వాదనలు ఆగస్టు 13న ముగియగా, తెలంగాణ తరఫున రిజాయిండర్ వాదనలు 14న జరిగాయని, సెప్టెంబరు 16 నుంచి 18 వరకు జరిగే ట్రైబ్యునల్ సమావేశాల్లో తెలంగాణ తదుపరి వాదనలు వినిపించాల్సి ఉందని న్యాయవాదుల బృందం సీఎం రేవంత్ రెడ్డికి ట్రైబ్యునల్ 65 శాతం, సరాసరి నీటి లభ్యతతో చేసిన కేటాయింపులతో కేవలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్(రెండు రాష్ట్రాలు)కు 1050 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి.

### బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..
## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



**హైదరాబాద్ :**బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు.

# పాత కక్షలు.. వేప చెట్టు విషయంలో ఘర్షణ

- గొడ్డలి దాడిలో ఇద్దరు మృతి..
- ఎస్సై నవీన్‌కుమార్ కు గాయాలు.
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కోదాడ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి.








**హుజూర్నగర్ ఆగస్టు 29 (ప్రజావాణి)**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మేళ్లచెరువు మండలం ఎర్రగట్టు తండాలో పాత కక్షలు తో పాటు ఒక వేప చెట్టు విషయంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర విషాదానికి దారితీసింది. శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుని పరస్పరం దాడులకు పాల్పడినట్లు సమాచారం.ఈ ఘర్షణలో గొడ్డలితో జరిగిన దాడిలో మంద వెంకటేశ్వర్లు సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, మరో వ్యక్తి సైదాకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు సమాచారం.ఘర్షణను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించిన మేళ్లచెరువు ఎస్సై నవీన్‌కుమార్ కు సైతం గాయాల య్యాయి. విషయం తెలుసుకున్న కోదాడ డీఎస్పీ శ్రీనివా స్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మఠంపల్లి, చింతలపాలెం ఎస్సైలు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గుగిళ్ల ఇథనాల్ ఫ్యాక్టరీ నుంచి మళ్లీ విషపూరిత వ్యర్థ జలాలు

## తోటపల్లి రిజర్వాయర్‌కు ముప్పు.. చేపలు, పంటలు, భూగర్భ జలాలపై తీవ్ర ఆందోళన

**బెజ్జంకి, ఆగస్టు 29 (ప్రజావాణి)**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గుగిళ్ల గ్రామంలోని ఎథనాల్ ఫ్యాక్టరీ నుంచి మళ్లీ విషపూరిత వ్యర్థ జలాలు విడుదలవుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర ఆందోళనకు దారితీశాయి. ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న నల్లటి కలుషిత నీరు వాగులు, చెరువుల్లోకి చేరుతూ తోటపల్లి రిజర్వాయర్‌లో కలుస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో చేపల మృతి.. మళ్లీ అదే పరిస్థితి?గతంలో కాలుష్యం కారణంగా చేపలు మృత్యువాత పడటంతో పాటు వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లిన ఘటనలను స్థానికులు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం మళ్లీ వ్యర్థ జలాల విడుదల కొనసాగితే చేపలు, జలచరాలు, పంటలు, పశువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించాలికలుషిత నీటి నమూనాలను వెంటనే సేకరించి శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాలని, వ్యర్థ జలాల విడుదలకు కారణాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. తోటపల్లి రిజర్వాయర్‌ను కాలుష్యం నుంచి కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.“విష జలాల విడుదలను వెంటనే అరికట్టాలి.. తోటపల్లి రిజర్వాయర్‌ను కాపాడాలి.. రైతులు, చేపలు, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాలి” అని స్థానికులు కోరుతున్నారు.



# ప్రణాళికాబద్ధమైన బోధనతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.
- విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలి.
- విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన
- భోజనం అందించాలి.
- సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,
- జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-**
ప్రణాళికాబద్ధమైన బోధనతో విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు సూచించారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలోని నిఘా కెమెరాల పనితీరు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు శాతాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్న అనంతరం తరగతి గదులను సందర్శించి బోధన తీరును పరిశీలించారు. జూనియర్ కళాశాల విద్యార్థినులకు నిర్వహిస్తున్న యూనిట్ పరీక్షల తీరును పరిశీలించి, పరీక్షల నిర్వహణపై సంబంధిత ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు నిర్ణీత ఆహార పట్టిక ప్రకారం నాణ్యమైన, పౌష్టికమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఆహార పట్టిక ప్రకారం అందించాల్సిన భోజన పదార్థాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనం తయారీలో నాణ్యత, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యాభ్యాసం, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి, రికార్డు అసిస్టెంట్ రాజు, సంబంధిత అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# వారి బుద్ధి మారదా - నకిలీ డాక్టర్లను అరెస్ట్ చేస్తే బెయిల్ పై వచ్చి మళ్లీ అదే అవతారం



వైద్యులను దేవుడితో సమానంగా చూస్తారు. ఎందుకంటే చావుపుట్టుకలు ఆ దేవుడి చేతిలో ఉన్నట్లే మన జననమరణాల నిర్ధారణ కూడా వైద్యుల చేతిలోనే ఉంటాయి. ఏదైనా అనారోగ్యం కారణంగా డాక్టర్? వద్దకు వెళ్తే అతనిపైనే ఆశలు పెట్టుకుని ఉంటాం. పోయే ప్రాణాన్ని తిరిగి తెప్పించగలుగుతాడని నమ్ముతాం. అంత గొప్ప వృత్తికి ప్రస్తుతం పలువురు మచ్చ తెచ్చి పెడుతున్నారు. వీధికో నకిలీ డాక్టర్? వెలుస్తూ దొంగ వైద్యం చేస్తున్నారు. దీని ద్వారా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో అర్హత లేకుండా వైద్యం చేస్తున్నారనే ఆరోపణలతో కొందరు పోలీసులకు దొరికిపోయారు. అయినా వారి బుద్ధి మారలేదు. మళ్లీ అదే అవతారమెత్తి అక్రమాలు చేస్తున్నారు.12 మంది డాక్టర్లను అరెస్ట్ : హైదరాబాద్? నగరంలో రెండురోజుల క్రితం 12 మంది దొంగ డాక్టర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా పది, ఇంటర్? మాత్రమే పాసై దొంగ సర్టిఫికెట్లతో క్లినిక్?లు తెరిచి రోగులకు చికిత్స చేస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు వెలుగులోకి తీసుకొచ్చారు. అయితే అరెస్ట్? చేసినవారు స్టేషన్? బెయిల్?పై బయటికి వచ్చారు. ఇలా వచ్చారో లేదో మళ్లీ క్లినిక్?లు తెరచి అక్రమాలు మొదలుపెట్టారు. చిలకలగూడ దర్గా గల్లీలో రెండు నకిలీ క్లినిక్‌లు పోలీసులకు చిక్కాయి. కానీ వీటిని రెండు రోజులుగా యథావిధిగా తెరిచి రోగులకు చికిత్స అందిస్తున్నారు.పర్యవేక్షణ లోపంతో ఈ ఘటనలు : క్లినిక్?, నర్సింగ్?హోంల వంటివి చట్టప్రకారం ప్రారంభించాలంటే కొన్ని నిబంధనలు ఉంటాయి. క్లినికల్? ఎస్టాబ్లిష్?మెంట్? యాక్టు కింద మొదట జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు దరఖాస్తు చేసుకోవాలి. అధికారులు వైద్యుల అర్హత, క్లినిక్?లోని మౌలిక వసతులు ఇతరత్రా పరిశీలించి అనుమతులిస్తారు. కానీ 80 శాతం క్లినిక్‌లకు అనుమతులు కరవయ్యాయి. తెలంగాణ మెడికల్ కమిషన్ నగర వ్యాప్తంగా 6 నెలల్లో 300 వరకు నకిలీ క్లినిక్?లను గుర్తించారు. డ్రగ్? కంట్రోల్? అథారిటీ నుంచి కూడా అనుమతులు తీసుకోవటం లేదు. ఇలా క్లినిక్? పక్కనే మెడికల్? షాపులు, క్లినిక్?లలోను మందులు నిల్వ ఉంచుతున్నారు. వాటిని అధిక ధరలకు రోగులకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా అమయాక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.నకిలీ వైద్యులను ఇలా గుర్తించండి : వీళ్లను గుర్తించేందుకు నిపుణులు చెబుతున్న సూచనలు ఇవే!ఆసుపత్రి లేదా క్లినిక్?కు వెళ్లినప్పుడు రిసెప్షన్ వద్ద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రదర్శించారో లేదో చెక్? చేసుకోవాలి.
ఒకవేళ వైద్యుని అర్హతల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే ‘ వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులోని సెర్చ్ టూల్‌లో వైద్యుని పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవాలి.వైద్యుల పేర్లతో పాటు విద్యార్హతలు, తెలంగాణ స్టేట్? మెడికల్? కౌన్సిల్? ఇచ్చిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా బోర్డుపై లేదా కనిపించేలా ప్రదర్శించాలి.
ఇవేవి లేకుండా ఎక్కడైనా నకిలీ వైద్యులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే, దయచేసి 112 నంబర్‌కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి.

# హైదరాబాద్‌లో నైట్ షిఫ్ట్ బస్ సర్వీసులు సెప్టెంబర్ 1 నుంచి ఈ 6 రూట్లలో అందుబాటులోకి

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో అర్ధరాత్రి వేళ ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా సెప్టెంబర్ 1 నుంచి రాత్రిపూట ప్రజా రవాణా సేవలు ప్రారంభం కానున్నాయని గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ సేవలు 6 మార్గాల్లో నడుస్తాయని, ఏవైనా సందేహాలు ఉంటే ప్రజలు 99592 26160 నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. 1. రూట్ నంబర్ 222ఎ (కోఠి నుంచి పటాన్‌చెరు వరకు) :ఈ మార్గంలో మొత్తం 4 బస్సులు ముషీరాబాద్, మియాపూర్-2 డిపోల నుంచి రెండేసి చొప్పున నడుస్తాయి. అబిడ్స్, లక్డీకాపూల్, కేర్ హాస్పిటల్, అన్నపూర్ణ, ఉషా కిరణ్, గుట్టల బేగంపేట, కొండాపూర్ క్రాస్‌రోడ్స్, హాఫీజ్‌పేట్, లింగంపల్లి, రామచంద్రాపురం, బీరంగూడ, పటాన్‌చెరు ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయి.కోఠి నుంచి మొదటి బస్సు రాత్రి 11:40 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 4:30 గంటలకు బయలుదేరుతాయి. (ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు)పటాన్‌చెరు నుంచి మొదటి బస్సు రాత్రి 11:00 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 4:55 గంటలకు బయలుదేరుతాయి. (ప్రతి 45 నిమిషాలకు ఒక బస్సు)2. రూట్ నంబర్ 218 (అఫ్జల్‌గంజ్ నుంచి పటాన్‌చెరు) :సీబీఎస్, కోఠి, లక్డీకాపూల్, ఎస్సార్‌నగర్, వై.జంక్షన్, కేపీహెచ్‌బీ, మియాపూర్, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగాబస్సులు: 2 (కాచిగూడ డిపో: 1, మియాపూర్-2 డిపో:



1)అఫ్జల్‌గంజ్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:05 గంటలకు (ప్రతి 1 గంట 10 నిమిషాలకు ఒకటి)పటాన్‌చెరు నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:15 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి)3. రూట్ నంబర్ 219 (సికింద్రాబాద్ నుంచి పటాన్‌చెరు) :ప్యారడైజ్, తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, బాలానగర్ క్రాస్‌రోడ్స్, ఐడీపీఎల్, ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్?బీ, హైదర్?నగర్, గంగారం, లింగంపల్లి రామచంద్రాపురం మీదుగాబస్సులు : 2 (కంటోన్మెంట్ డిపో: 1, మియాపూర్-2 డిపో నుంచి 1)సికింద్రాబాద్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు (ప్రతి 1 గంట 10 నిమిషాలకు ఒకటి)పటాన్‌చెరు నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి)4. రూట్ నంబర్ 290ఖ (హయత్ నగర్ నుంచి సికింద్రాబాద్) :భాగ్యలత, పనామా, ఎల్బీనగర్, అల్కాపురి, నాగోల్, నాగోల్ మెట్రో స్టేషన్, సర్వే ఆఫ్ ఇండియా, ఎన్?జీఆర్ఐ, తార్నాక, ఆలుగడ్డ బావి, రేతి ఫైల్, సికింద్రాబాద్ ఆల్ఫా, జేబీఎస్ మీదుగబస్సులు : 3 (హయత్ నగర్ డిపో నుంచి 2, కంటోన్మెంట్ నుంచి 1).హయత్ నగర్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:00 గంటలకు (ఫ్రీక్వెన్సీ : ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒకటి).సకింద్రాబాద్ నుంచి : మొదటి బస్సు రాత్రి 11:25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:00 గంటలకు (ప్రతి 1 గంట 15 నిమిషాలకు ఒక బస్సు).5. రూట్ నంబర్ 195ఔ (బాచుపల్లి నుంచి వేవ్‌రాక్ వరకు) :నిజాంపేట్, నిజాంపేట్ క్రాస్‌రోడ్స్, జేఎన్?టీయ, హైటెక్ సిటీ, ఈఎస్?ఐసీ, ఇందిరా నగర్, ఇన్ఫోసిస్, ఇన్ఫోటెక్ మీదుగా.బస్సులు: 3 (మియాపూర్-2 డిపో నుంచి).బాచుపల్లి నుంచి : మొదటి బస్సు రాత్రి 9:15 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3:10 గంటలకు (ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు).

# దేశానికే ఆదర్శంగా అమరావతిలో స్పోర్ట్స్ సిటీ




**తిరుపతి, ఆగస్టు 29:** అమరావతిలో స్పోర్ట్స్ సిటీ రాబోతోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అంతర్జాతీయ క్రీడా దినోత్సవ ముగింపు సభలో మాట్లాడుతూ.. భారతదేశానికే ఆదర్శంగా అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ ‘స్పోర్ట్స్ సిటీ’, ‘స్పోర్ట్స్ యూనివర్సిటీ’ ఏర్పాటు కానున్నాయని తెలిపారు. క్రీడలను ప్రోత్సహించటంలో భాగంగా సీఎం చంద్రబాబు.. ప్రముఖుల అకాడమీలను ప్రోత్సహిస్తున్నారన్నారు. పీవీ సింధు, పుల్లెల గోపీచంద్, కిదాంబి శ్రీకాంత్ వంటి ప్రముఖుల అకాడమీలకు ప్రభుత్వం నుంచి స్థల కేటాయించినట్లు చెప్పారు.అరకు నుంచి తిరుపతి వరకు, శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు 6 ప్రత్యేక అకాడమీలను ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ప్రపంచంలో ఏ ఈవెంట్ జరిగినా ఏపీ నుంచి కనీసం ఒక క్రీడాకారుడైనా పాల్గొనాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విశాఖపట్నంలో ప్రధాని మోదీ సమక్షంలో జరిగిన ప్రపంచ యోగా దినోత్సవంలో 5 లక్షల మంది పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని ‘హెల్దీ, వెల్దీ అండ్ హ్యాపీ స్టేట్’గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని చెప్పుకొచ్చారు. జాతీయ క్రీడా దినోత్సవం (ధ్యాన్‌చంద్ జయంతి), తెలుగు భాషా దినోత్స వం(గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి) సందర్భంగా తిరుపతి వేదికగా క్రీడాకారులకు మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.అదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి మండిపల్లిరాబోయే 50 ఏళ్లకు సరిపడా అత్యుత్తమ క్రీడా మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్రాన్ని 3 జోన్లుగా(వైజాగ్, అమరావతి, తిరుపతి) విభజన చేసినట్లు తెలిపారు. క్రీడా పరికరాల తయారీ కోసం నెల్లూరు పరిసరాల్లో 1,000 ఎకరాల్లో ‘స్పోర్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్’ ఏర్పాటు కు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# హైదరాబాద్‌లో గంజాయి చాక్లెట్ల కలకలం.. నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్, ఆగస్టు 29:** నగరంలోని శామీర్‌పేట్‌లో భారీగా గంజాయి చాక్లెట్లు పట్టుపడటం కలకలం రేపింది. యువత, చిన్నారులే లక్ష్యంగా గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి భారీఎత్తున గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన బైద్‌నాథ్, అతడి భార్య పూజారి కొంతకాలంగా శామీర్‌పేట్‌లో నివసిస్తున్నారు. వారు ఓ పాన్‌షాప్ పెట్టుకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే, అక్రమ మార్గంలో డబ్బు సంపాదించడానికి అలవాటుపడిన వారు.. గంజాయిని చాక్లెట్ల రూపంలో అమ్ముతున్నారు. పాన్‌షాప్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. సదరు షాప్‌పై దాడి చేశారు. బైద్‌నాథ్‌ను అరెస్ట్ చేసి 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న అతడి భార్య కోసం గాలిస్తున్నట్టు చెప్పారు. ఈ సంఘటనతో అప్రమత్తమైన పోలీసులు పాఠశాలలు, కాలేజీల వద్ద నిఘా పెంచారు. తల్లిదండ్రులు తమ పిల్లలు కొనుగోలు చేసే ఆహార పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com